# మొక్కలతోనే మానవ జీవితం ముడిపడి ఉంది

◆ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్

ఇల్లెందు రూరల్, జూన్ 19: మొక్కలతోనే మానవ జీవితం ముడిపడి ఉందని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ అన్నారు.సోమవారం హరితోత్సవం సందర్భంగా ప్రభుత్వాసుపత్రిలో మొక్కలు నాటి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ అంకుషావలి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్, ఎంపీటీసీ శీలం ఉమ, పార్టీ ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, ఆసుపత్రి ఇన్‌చార్జ్ డాక్టర్ శిరీష్, డాక్టర్ హర్ష, కౌన్సిలర్లు కటకం పద్మావతి, జేకే శ్రీనివాస్, కటకం పద్మావతి, నాయకులు కృష్ణ, ఆశ కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని మొండితోగులో సర్పంచ్ చీమల వీరభద్రం, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రామలింగేశ్వర్‌రావు, ఓబీ డంపింగ్ యార్డులో జీఎం జాన్ ఆనంద్ మొక్కలు నాటారు.



ప్రభుత్వాసుపత్రిలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే హరిప్రియ, సిబ్బంది

## గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

టేకులపల్లి, జూన్ 19: ఎమ్మెల్యే స్వగ్రామం అయిన దాస్ తండాలో ముత్యాలమ్మ, బొడ్రాయి, నాభిశిలను ప్రతిష్ఠించి పదహారు రోజులైన సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియానాయక్ ఆధ్వర్యంలో ముత్యాలమ్మకు బోనం చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు బానోత్ రామానాయక్, పూల్‌సింగ్ నాయక్, బానోత్ రవికుమార్, రమేశ్, మోహన్, శంకర్, నాగేందర్, కృష్ణ, బన్సీ, వెంకట్రాం, రూప్‌సింగ్ పాల్గొన్నారు.



హరితహారంలో అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు రవీంద్రభారతిలో సోమవారం జరిగిన కార్యక్రమంలో మంత్రుల చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ – ఇల్లెందు రూరల్

## శివాలయంలో ప్రత్యేక పూజలు

అన్నపురెడ్డిపల్లి, జూన్ 19: స్థానిక భ్రమరాంబ సమేత శ్రీమల్లికార్జున స్వామి ఆలయంలో సోమవారం స్వామి వారికి అర్చకులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకాలు, అర్చనలు, ధూపదీప నైవేద్యాలు, మహానివేదన కార్యక్రమాలను నిర్వహించారు. తహసీల్దార్ భద్రకాళీ, ఎంపీడీవో అన్నపూర్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# వనాలతో గ్రామాలు కళ కళ లాడాలి







అశ్వారావుపేట టౌన్ :హరితోత్సవంలో పేరాయగూడెం సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, చంద్రుగొండ: మద్దుకూరులో ప్రజాప్రతినిధుల ర్యాలీ, అన్నపురెడ్డిపల్లిలో...

అశ్వారావుపేట టౌన్, జూన్ 19: గ్రామాలు నిత్యం పచ్చదనంతో కళకళలాడాలని ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి అన్నారు. అశ్వారావుపేట, పేరాయగూడెం పంచాయతీల్లో, క్రీడా ప్రాంగణం, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో హరితహార కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పేరాయిగూడెం సర్పంచ్ నార్లపాటి సుమతి, ఉపసర్పంచ్ తగరం జగన్నాధం, ఎంపీడీవో గొట్టిపర్తి శ్రీనివాసరావు, ఈవో గజవెల్లి హరికృష్ణ, బీఆర్ఎస్ నాయకులు యూఎస్ ప్రకాశ్, శెట్టిపల్లి రఘురాం, తాడేపల్లి రవి, సిబ్బంది నరేశ్, మహేశ్ పాల్గొన్నారు.

చంద్రుగొండ, జూన్ 19: మద్దుకూరు, రావికంపాడు, తిప్పనపల్లి గ్రామాల్లో హరితోత్సవంలో ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటి ర్యాలీ నిర్వహించారు. ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలు నేడు వృక్షాలుగా మారుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రేవతి, ప్రజాప్రతినిధులు, నాయకులు దారా వెంకటేశ్వరరావు, సయ్యద్ రసూల్, నల్లమోతు వెంకటనారాయణ, భూపతి రమేశ్, మేడా మోహన్‌రావు, గాదె లింగయ్య, కొదుమూరి జనార్దన్‌రావు, సత్తి నాగేశ్వరరావు, మద్దిరాల చిన్నపిచ్చయ్య, లంకా విజయలక్ష్మి, బానోత్ రన్య, పూసం వెంకటేశ్వర్లు, బానోత్ కుమారి పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి, జూన్ 19: హరితోత్సవంలో భాగంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సోమవారం ర్యాలీలు నిర్వహించి గ్రామాల్లో మొక్కలను నాటారు. అన్నపురెడ్డిపల్లిలోని ఆలయాల్లో జడ్పీటీసీ భారతలాలమ్మ మొక్కలు నాటి, మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్‌రావు, వైస్ ఎంపీపీ మామిళ్లపల్లి రామారావు, తహసీల్దార్ భద్రకాళీ, ఎంపీడీవో అన్నపూర్ణ, ఆలయ మేనేజర్ వెంకటరమణ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

టేకులపల్లి, జూన్ 19: మండలంలోని బోడు, గోలియాతండా, రోళ్లపాడు గ్రామాల్లో నిర్వహించిన హరితోత్సవంలో ఎంపీపీ భూక్యా రాధ మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఇర్ప లక్ష్మీనారాయణ, బోడ నిరోష, దారావత్ లలిత, ఎంపీడీవో వీరబాబు, ఏపీవో శ్రీనివాస్, ఎంఈవో ఠాగూర్ రాంసింగ్, ఎంపీవో గణేశ్ గాంధీ, కార్యదర్శులు బాలకృష్ణ, శిరీష, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



టేకులపల్లి :ర్యాలీలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

## ఓటర్ల జాబితా పరిశీలన



ఓటర్ల జాబితా పరిశీలిస్తున్న ప్రత్యేక బృందం

అశ్వారావుపేట, జూన్ 19: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ముగ్గురు సభ్యులతో ఒక అధికారుల బృందం సోమవారం రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ లూథర్ విల్సన్ నేతృత్వంలో తొలగించిన ఓట్లను పరిశీలించారు. ఓటరు మృతి, ఇతర ప్రాంతాలకు వలస, రెండుకు పైగా ఓట్లు ఉన్న అంశాల ఆధారంగా ఓట్లు తొలిగించిన కారణాలను తనిఖీ చేశారు.

## 'స్త్రీనిధి' అధికారుల విచారణ



రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

చంద్రుగొండ, జూన్ 19: మండలంలోని పోకలగూడెం గ్రామంలో స్త్రీనిధి రుణాల సొమ్ము రికవరీపై సోమవారం డీఆర్‌డీఏ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్త్రీనిధి ఆర్ఎం సంపత్, ఆడిటర్లు కిరణకుమార్, వీరభద్రం విచారణ చేపట్టారు. గ్రామంలో 22 స్వయం సహాయక సంఘాలు ఎంత రుణాలు తీసుకున్నారు, ఎంత మంది రుణాలు తిరిగి చెల్లించారు? అనే విషయాలు పూర్తి స్థాయిలో మూడు రోజుల పాటు విచారణ చేపడతారని సెర్ప్ ఏపీఎం సంతోశ్‌కుమార్ తెలిపారు.

## వ్యక్తిపై దాడి : ముగ్గురిపై కేసు

టేకులపల్లి, జూన్ 19: కుటుంబ కలహాలతో వ్యక్తిపై దాడి చేయడంతో ముగ్గురిపై కేసు నమోదైన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. ఎస్సై గన్‌రెడ్డి రమణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... తొమ్మిదోమైలుతండా గ్రామ పంచాయతీ పరిధి తంగెళ్లతండా గ్రామానికి చెందిన ఇస్లావత్ నగేష్‌పై వారి కుటుంబ సభ్యులు ఇస్లావత్ కృష్ణ, ఇస్లావత్ శంకర్, పార్వతి ఆదివారం సాయంత్రం దాడి చేశారు. ఈ క్రమంలో నగేష్ తలకు బలమైన గాయం కావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు.ఖమ్మంలో ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. నగేష్ భార్య శైలు ఫిర్యాదు మేరకు ఇస్లావత్ కృష్ణ, శంకర్, పార్వతిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## రంగారావుకు ఎమ్మెల్యే నివాళి

దమ్మపేట, జూన్ 19: మొద్దులగూడెం గ్రామానికి చెందిన బాల రంగారావు సంవత్సరీకం కార్యక్రమంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని రంగారావు చిత్రపటానికి నివాళి అర్పించి కుటుంబసభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

## జీఎం జాన్ ఆనంద్‌కు సన్మానం

ఇల్లెందు రూరల్, జూన్ 19: ఏరియా నూతన జీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టిన జాన్ ఆనంద్‌ను జీఎం కార్యాలయంలో సోమవారం టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు ఎస్ రంగనాథ్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ కొత్తగూడెం రీజియన్ సెక్రటరీ కూసం వీరభద్రయ్య, జీఎం కమిటీ మెంబర్లు వెంకటేశ్వర్లు, గౌస్ మియా, దరియాసింగ్, రాజు, అనిల్‌కుమార్, మేకల శంకర్‌రావు, రవినాయక్, అశోక్, శ్రీనివాస్‌రెడ్డి, మధు, జాఫర్, చంద్రశేఖర్, రాము, ఈశ్వర్‌సింగ్, రమేశ్‌బాబు, అశోక్, కరీం పాల్గొన్నారు.



నూతన జీఎంను సన్మానిస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

## జేఈఈ అడ్వాన్స్ ర్యాంకర్లకు పీవో అభినందన

దమ్మపేట రూరల్, జూన్ 19: జేఈఈ అడ్వాన్స్ 2023 ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ర్యాంకర్లను భద్రాచలం ఐటీడీఏ పీవో గౌతమ్ పొట్రు సోమవారం అభినందించారు. దమ్మపేట గిరిజన బాలుర కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులు భూక్యా చంద్రప్రకాశ్ 814 ర్యాంకు, తేజావత్ గణేశ్ 872, భూక్యా సురేశ్ 1230, ఇస్లావత్ గణేశ్ 1,264, బాదావత్ అశోక్ 1401 ర్యాంకులను సాధించారు. విద్యార్థులు, రీజినల్ కో–ఆర్డినేటర్ డేవిడ్ రాజు, ప్రిన్సిపాల్ జానూనాయక్ పీవోను కలిశారు. ఈసందర్భంగా పీవో ర్యాంకర్లను అభినందించారు.



విద్యార్థికి మెమెంటో అందజేస్తున్న పీవో గౌతమ్

## ఆదివాసీలకు న్యాయం చేయండి

టేకులపల్లి, జూన్ 19: మొక్కంపాడు ఆదివాసీలకు అన్యాయం జరగకుండా చూడాలని ఆదివాసీ హక్కుల సంఘం జాతీయ కన్వీనర్ ఆర్ లక్ష్మయ్య అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో తుడుదెబ్బ నాయకులు వట్టం కన్నయ్య, పూనెం బాలకృష్ణ, వాసం రామకృష్ణ, వర్స శ్రీనివాస్, మంతిని సంజీవరావు, వట్టం ప్రశాంత్, వీరభద్రం, కుంజ వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు గిజ్జ జయసుధ, కుంజ రాఘవులు, చీమల భద్రయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన అవసరం

అశ్వారావుపేట, జూన్ 19: విద్యార్థులకు చట్టాలపై కనీస అవగాహన అవసరమని ఎస్సై రాజేష్ కుమార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం పోలీస్ శాఖ పనితీరుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పలు సెక్షన్లు, వాటి ప్రాముఖ్యత, కోర్టు ద్వారా న్యాయం ఎలా పొందవచ్చో వివరించారు. చట్టాలపై అవగాహన ఉన్నప్పుడు న్యాయం పొందటానికి అవకాశాలు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం నర్సింహారావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.